- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

బుధవారం
29-04-2026

సంపుటి : 01 సంచిక :38 పేజీలు : 08 వెల : ₹5/- తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 38 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

## ప్రధాని మోదీ..
# గోల్డెన్ గోల్

### ఫుట్‌బాల్ ఆడుతూ యువతలో ఉత్సాహం

- సిక్కిం పర్యటనలో క్రీడాకారులతో కలిసి ఆట
- మైదానంలో ఉత్సాహంగా కనిపించిన ప్రధాని
- సోషల్ మీడియాలో వీడియో, ఫోటోలు
- యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కామెంట్స్

ఈశాన్య రాష్ట్రం సిక్కిం.. ప్రకృతి అందాలకే కాదు, క్రీడా స్ఫూర్తికి కూడా పెట్టింది పేరు. ఆ స్ఫూర్తిని మరింత రగిలిస్తూ ప్రధాని మోదీ తన సిక్కిం పర్యటనలో ఫుట్‌బాల్ ఆడి అందరినీ ఆశ్చర్యపరిచారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవ ముగింపు వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని, అక్కడ స్థానిక క్రీడాకారులతో కలిసి మైదానంలో ఉత్సాహంగా గడిపారు. ప్రస్తుతం ఈ ఫోటోలు, వీడియోలు దేశవ్యాప్తంగా నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. ఏడు పదుల వయసులోనూ ప్రధాని మోదీ మైదానంలో చూపిన చురుకుదనం యువతకు ఆదర్శంగా నిలుస్తోందని క్రీడాభిమానులు ప్రశంసిస్తున్నారని ఏఎన్ఐ వార్తా సంస్థ రిపోర్ట్ చేసింది. తన అధికారిక 'ఎ' ఖాతాలో మోదీ స్వయంగా ఈ ఫోటోలను, ఒక ఆసక్తికరమైన వీడియోను పంచుకున్నారు. దేశంలో క్రీడలను ప్రోత్సహించేందుకు, 'ఫిట్ ఇండియా' లక్ష్యాన్ని సాధించేందుకు ఆయన స్వయంగా గ్రౌండ్‌లో ఆడిన తీరు ఒక చక్కని ఉదాహరణగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.



3

- న్యూఢిల్లీ,





## ఇలాగైతే విమానాలను
# నడపలేం

- విమాన ఇంధన ధరలను అదుపు చేయండి
- వెంటనే కేంద్రం జోక్యం చేసుకోవాలి
- కేంద్ర విమానయాన శాఖకు ఎఫ్ఐఏ లేఖ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28,(మహా ప్రభ)
విమాన ఇంధన ధరల పెరుగుదలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. విమాన ఇంధన ధరల్ని అదుపులోకి తెచ్చేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరింది. ఈ మేరకు కేంద్ర విమానయాన శాఖకు మంగళవారం లేఖ రాసింది. కేంద్రం జోక్యం చేసుకుని విమాన ఇంధన ధరలు తగ్గించకుంటే విమానయానాన్ని కొంతకాలం మూసివేయాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఎఫ్ఐఏ సంస్థ ఇండిగో ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా, స్పైస్ జెట్ వంటి సంస్థలకు ప్రతినిధిగా వ్యవహరిస్తుంది. తాజాగా ఆయా సంస్థల తరఫున కేంద్రానికి లేఖ రాసింది. ఎఫ్ఐఏ ప్రకారం.. ప్రస్తుతం అంతర్జాతీయ పరిణామాల వల్ల విమాన ఇంధన ధరలు (ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్/ఏటీఎఫ్ భారీగా పెరిగాయి. దీంతో విమానయాన సంస్థలపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. విమాన ఇంధన ధరల పెరుగుదల వల్ల విమానాల నిర్వహణ కష్టమైపోతోంది.

-మిగతా 3 లో

# ప్రశ్నిస్తే.. జైలుకేనా?

### కాంగ్రెస్ ది అరాచక పాలన

- ఇదేం ప్రజాపాలన అంటూ సర్కార్‌పై హరీష్ రావు ఫైర్
- నేనే రాజు.. నేనే మంత్రి అంటే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరిక
- ఎన్ని కేసులు పెట్టినా గులాబీ సైనికులు ప్రశ్నిస్తూనే ఉంటారని స్పష్టీకరణ
- ఫేక్ పోస్టులు పెట్టిన వారిపై కేసులు ఎందుకు పెట్టలే?
- క్రిశాంక్‌పై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్
- రేవంత్ రెడ్డి పాలనకు రోజులు దగ్గరపడ్డాయని వ్యాఖ్య



సంగారెడ్డి –ఏప్రిల్ 28,(మహా ప్రభ)
కాంగ్రెస్ ది అరాచక పాలన అని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడమేనా ప్రజాపాలన అని నిలదీశారు. నేనే రాజు.. నేనే మంత్రి అంటూ వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావుతో కలిసి హరీష్ రావు పరామర్శించారు.

-మిగతా 3 లో

## నేడు బెంగాల్లో
# రెండోదశ పోలింగ్


- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 142 స్థానాలకు ఎన్నికలు
- రంగంలో 1448 మంది అభ్యర్థులు
- ఓటుహక్కు వినియోగించుకోనున్న మూడు కోట్ల మంది ప్రజలు

3



## నేడు తెలంగాణ
# టెన్త్ ఫలితాలు విడుదల

- మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడి
- ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తి
- సుమారు 5.15 లక్షల మంది
  రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు.
- విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం



3



## తెలంగాణలో పెరిగిన
# ఎండల తీవ్రత

- ఇప్పటికే వడదెబ్బకు ముగ్గురు మృతి
- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న హీట్‌వేవ్
- భారీగా పెరిగిన విద్యుత్ వినియోగం

హైదరాబాద్, ఏప్రిల్ 28,(మహా ప్రభ)
తెలుగు రాష్ట్రాల్లో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో బయటకు రావడం కష్టంగా మారింది. తెలంగాణలోని నిజామాబాద్ జిల్లాలో అత్యధికంగా 46 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండల తీవ్రత కారణంగా తెలంగాణలో విషాద ఘటనలు చోటుచేసుకున్నాయి. వడదెబ్బతో ముగ్గురు మృతి చెందగా, పిడుగుపాటుకు ఒకరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇకపోతే దేశవ్యాప్తంగా

-మిగతా 3లో

## ఫ్యూచర్ కోసమే...
# సిటీ నిర్మాణం


### ప్రపంచ దేశాలకు ధీటుగా నగర ప్రణాళిక


- 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం
- ఓఆర్ఆర్ పెద్ద అసెట్ కానుంది
- అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినల్
- మెట్రో విస్తరణతో అద్భుత కనెక్టివిటీ
- గ్రామాల ప్రజలు సిటీలో భాగం కావాలి
- ప్రజాప్రతినిధులు సిటీ కోసం కృషి చేయాలి
- మూడు బుల్లెట్ ట్రైన్స్ కేంద్రంగా శంషాబాద్
- ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ నిర్మాణానికి సిఎం రేవంత్ శంకుస్థాపన



హైదరాబాద్ ఏప్రిల్ 28,(మహా ప్రభ)
ఫ్యూచర్ సిటీ భవిష్యత్ తరాలకు వరమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందరి కృషితోనే ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. ఈ సిటీ నిర్మాణం అంత సులభం కాదన్నారు. అయితే పక్కా ప్రణాళికతో ప్రపంచ నగరాలకు దీటుగా నిర్మించబోతున్నామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే నగరంలో తమనూ కలపాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని వెల్లడించారు. ప్రజల్ని అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ చెప్పుకొచ్చారు. రంగారెడ్డి జిల్లా మీర్ఖాన్‌పేట్‌లో ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ శంకుస్థాపన చేశారు.

-మిగతా 3 లో





## పెట్రోల్, డీజిల్ ధరలు
# భారీగా పెంపు

- దేశవ్యాప్తంగా కొరతపై పుకార్లు
- పుకార్లను ఖండించిన కేంద్రం
- అలాంటి ఆలోచన లేదని స్పష్టీకరణ


న్యూఢిల్లీ, ఏప్రిల్ 28,(మహా ప్రభ)
నేడు బెంగాల్ ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారంటూ వస్తున్న పుకరార్లులను కేంద్రం తోసిపుచ్చింది. అయితే అలాంటిదేమీ లేదని వినియోగదారులకు హామీ ఇచ్చింది. పశ్చిమబెంగాల్ పోలింగ్ ఈనెల 29న పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగనున్నాయంటూ వస్తున్న ఊహాగానాలను కేంద్రం కొట్టివేసింది. అలాంటి ఆలోచన ఏదీ లేదని వివరణ ఇచ్చింది. పశ్చిమాసియాలో ఘర్షణలతో గత రెండు నెలలుగా క్రూడాయిల్ ధరలు 50 శాతం పెరిగాయి. అయినప్పటికే రికార్డు స్థాయిలో గత నాలుగేళ్లుగా రిటైల్ పెట్రోల్, డిజిల్ ధరల్లో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు.

-మిగతా 3 లో

## తెలంగాణ కొత్త డీజీపీగా
# సీవీ ఆనంద్ నియామకం



3




# ఇరాన్ పతనమైంది..

- హార్ముజ్ తెరిచేందుకు సిద్ధంగా ఉంది..
- డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28,(మహా ప్రభ)
హార్ముజ్ జలసంధి అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ పతనమైందని, హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధంగా ఉందని ట్రంప్ ప్రకటించారు. ఈ విషయాన్ని తమకు ఇరాన్ తెలిపినట్లు ట్రంప్ అన్నారు. పతనం అంచున ఉన్నందున తాము హార్ముజ్ జలసంధిని వెంటనే తెరుస్తామని ఇరాన్ కోరిందని ట్రంప్ వెల్లడించారు.అయితే, ఈ అంశంపై ఇరాన్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ, హార్ముజ్‌ను తెరిచేందుకు ఇరాన్ ఇటీవల అమెరికాకు షరతు విధించిన సంగతి తెలిసిందే. హార్ముజ్ జలసంధిని అమెరికా దిగ్బంధనం నుంచి తొలగిస్తేనే తాము ఈ జలసంధిని తెరుస్తామని ప్రకటించింది. ఈ జలసంధిపై ఇరాన్ దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తోంది. ఈ చిన్న జలసంధి ప్రపంచ సముద్ర రవాణా మార్గానికి కీలకం. ముఖ్యంగా

-మిగతా 3 లో



## అమరావతి - హైదరాబాద్
# మధ్య బుల్లెట్ ట్రైన్

- 70 నిముషాల్లోనే ప్రయాణం
- చంద్రబాబు విజనరీ లీడర్
- కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

3

# వినీతిపై పోరాటం కొనసాగిస్తాం



3

# దేశవ్యాప్తంగా హీట్‌వేవ్..

**-గరిష్ఠ స్థాయికి విద్యుత్ వినియోగం..**
**-ఒక్క రోజే 256 గిగావాట్ల వాడకం**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం(గాశీషవతీ ఱవమ్ఖఅం) కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం , ఏప్రిల్ 27వ తేదీన సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రీయల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది. 2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

## బాల్య వివాహాలు రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి

**- అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జిల్లా ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు..బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీఎఫ్.ఓ జోజి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట్‌లో NO బాల్య వివాహాలు NO డ్రగ్స్' అవగాహన కార్యక్రమం


**శివంపేట,ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
శివంపేట్ మండల కేంద్రంలోని చౌరస్తాలో 'NO బాల్య వివాహాలు -- NO డ్రగ్స్' అనే నినాదంతో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమాన్ని ఎస్ఐ రంజిత్ రెడ్డి, ఎంపీడీవో వెంకట లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, వైద్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాలు మరియు డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు వివరించారు. ముఖ్యంగా యువత ఈ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. అలాగే సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా ఈ సమస్యలను పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు.

## చిత్తూరులో జర్నలిస్టు దారుణ హత్య




**తిరుపతి ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
చిత్తూరు జిల్లాలో పలమనేరు నియోజకవర్గం వి.కోట మండలం రహమత్‌నగర్‌లో జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ఉదయం వాకింగ్‌కు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వేట కత్తులతో దాడి చేసి విచక్షణారహితంగా నరికి చంపారు. దీంతో అక్కడిక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతుండగా, జర్నలిస్టు సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఎన్ని అడ్డంకులు వచ్చినా మహిళా రిజర్వేషన్‌ల అమలుకు కృషి చేస్తాం



**న్యూఢిల్లీ ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ల బిల్లు కు ఆమోదం కోసం తాము ఎంతగానో ప్రయత్నించామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. కాంగ్రెస్ , సమాజ్‌వాది పార్టీ లాంటి ప్రతిపక్ష పార్టీల నీచ రాజకీయాలవల్లే ఆ చట్టం అమల్లోకి రాకుండా ఆగిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలు అభివృద్ధి చెందడం.. అసెంబ్లీలు, పార్లమెంట్‌కు రావడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని వ్యాఖ్యానించారు. అందుకే 40 ఏళ్లుగా ఈ బిల్లును అడ్డుకుంటూనే ఉన్నారని అన్నారు. వారణాసి లో జరిగిన ఓ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షాలు తమ తప్పులు కప్పిపుచ్చుకోవడానికి సాకులు వెతుకుతున్నాయని ప్రధాని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా మహిళా రిజర్వేషన్‌లను అమలు చేయడానికి తాము కృషి చేస్తూనే ఉంటామని చెప్పారు. లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్‌లు అమలు చేయడమనే మహా యజ్ఞాన్ని మొదలు పెట్టేందుకు తాము సిద్ధమవుతున్నామని అన్నారు. అందుకోసం మాతృమూర్తుల ఆశీస్సులు తీసుకునేందుకు వారణాసి వచ్చానని ప్రధాని చెప్పారు. ఈ బిల్లును తేవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయ పార్టీల కోసం తెచ్చింది కాదని ప్రధాని చెప్పారు. సాధారణ కుటుంబాల మహిళలు పార్లమెంటు, అసెంబ్లీలకు రావాలని కోరుకున్నానని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం అధికారం తమ కుటుంబాలకే పరిమితం కావాలని కోరుకుంటున్నాయని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లపై తమ పోరాటం ముగిసిపోలేదని, చట్టాన్ని అమలు చేసేవరకు పోరాడుతూనే ఉంటామని చెప్పారు.

# హిప్పోలను చంపకండి ప్లీజ్..

**-కొలంబియా సర్కారుకు అనంత్ అంబానీ వినతి**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
రిలయన్స్ ఇండస్ట్రీస్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తన గొప్ప మనసు చాటుకున్నారు. తాము తమ దేశంలోని 80 హిప్పోపొటమస్ లను చంపాలనుకుంటున్నామని కొలంబియా ప్రభుత్వం చేసిన ప్రకటనపై ఆయన స్పందించారు. ఆ హిప్పోలను చంపవద్దని, వాటికి వంతారా జంతు సంరక్షణ కేంద్రంలో శాశ్వత నివాసం కల్పిస్తానని అనంత్ అంబానీ హామీ ఇచ్చారు. ఈ మేరకు కొలంబియా పర్యావరణ, సుస్థిర అభివృద్ధి శాఖకు అభ్యర్థన పంపారు. ప్రాణం ఉన్న జీవులుగా వాటికి జీవించే హక్కు ఉందని, వాటికి కావాల్సిన అన్ని సదుపాయాలు, సురక్షితమైన పరిస్థితులను తాము కల్పిస్తామని అనంత్ అంబానీ తెలిపారు. కాగా కొలంబియాలోని మగ్దలీనా నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నీటి ఏనుగుల వల్ల అక్కడి జీవవైవిధ్యానికి, పర్యావరణ వ్యవస్థకు హాని కలుగుతుండటంతో వాటిని చంపేయాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించుకుంది. వాటివల్ల ప్రజలకు కూడా ప్రమాదం పొంచి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఈ హిప్పోలు దక్షిణ అమెరికాకు చెందినవి కావు. వీటిని అప్పట్లో డ్రగ్ వ్యాపారి ఎస్కోబార్ ఆఫ్రికా నుంచి తీసుకువచ్చి తన సొంత జూలో ఉంచాడు. అనంతరం ఎస్కోబార్‌ను అరెస్టుచేయడంతో అతని అధ్యాయం ముగిసింది. హిప్పోల సంరక్షణ పట్టించుకోకపోవడంతో నదీ పరివాహకప్రాంతంలో ఉంటున్నాయి. వీటి సంతతి బాగా పెరగడంతో ఆహారం కోసం జనావాస ప్రాంతాలకు చొరబడుతున్నాయి. ప్రజలపై దాడులు చేయడం, చేపలు, తాబేళ్లను తినడం చేస్తున్నాయి. దాంతో వాటి జనాభాను నియంత్రించాలని కొలంబియా సర్కారు నిర్ణయం తీసుకుంది. అందులోభాగంగా 80 హిప్పోలను చంపివేయాలని ప్రభుత్వ అధికారులు ప్రతిపాదించారు. కాగా, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత్ అంబానీ నిర్వహిస్తున్న అతిపెద్ద వన్యప్రాణుల పునరావాస కేంద్రం వంతారా. ఈ అభయారణ్యం గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో కొన్ని వేల ఎకరాల్లో విస్తరించి ఉంది. ఇందులో రెండు వేలకు పైగా జంతువులు ఉన్నాయి. వేటగాళ్ల బారిన పడి గాయపడిన లేదా నిరాదరణకు గురైన జంతువులను వంతారా బృందం రక్షించి వాటికి ప్రత్యేక వైద్య సంరక్షణ, పునరావాస సదుపాయాలు కల్పిస్తూ ఉంటుంది.

# ఇండియాకు రానున్న రష్యా ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్

**రక్షణ రంగం బలోపేతం**



**న్యూఢిల్లీ ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
S-400 : రష్యాకు చెందిన ఎస్400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ త్వరలో ఇండియాకు రానున్నాయి. ఇవి ఐదో దశ డిఫెన్స్ సిస్టమ్స్. ఇప్పటికే నాలుగోదశ ఎస్400 క్షిపణులు ఇండియాకు చేరాయి. వీటిని ఇండియా గతంలోనే ఉపయోగించింది కూడా. గత ఏడాది పాకిస్తాన్?పై ఇండియా ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ దాడి సమయంలో భారత వాయుసేన.. ఎస్400 డిఫెన్స్ సిస్టమ్స్ ను ఉపయోగించింది. ఇప్పుడు ఎస్400 ఐదో దశలో ఇండియాకు అందించేందుకు రష్యా సిద్ధమైంది. వచ్చే నవంబర్ నెలలోనే ఇవి ఇండియాకు రానున్నట్లు సమాచారం. వచ్చే నెల మధ్యలో నాలుగో ఎస్ 400 క్షిపణి విధ్వంసక వ్యవస్థలు ఇండియన్ పోర్టుకు చేరుకుంటాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇండియా--రష్యాల మధ్య ఉన్న సైనిక సహకారం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్షిపణులు 400 కిలోమీటర్ల రేంజ్ కలిగి ఉన్నాయి. మరోవైపు కొత్తగా ఇంకో ఐదు ఎస్ 400 సిస్టమ్స్ కొనేందుకు కేంద్రం అంగీకరించింది. 400 కిలోమీటర్ల పరిధిలో భారత గగనతలంపైకి దూసుకొచ్చే క్షిపణుల్ని, విమానాల్ని ఇవి ధ్వంసం చేస్తాయి. ముఖ్యంగా పాకిస్తాన్ నుంచి సింధు నది ప్రాంతం నుంచి వచ్చే గగనతల దాడుల్ని ఇవి అడ్డుకుంటాయి. ఇప్పటికే భారత రక్షణ రంగ అధికారులు రష్యా సందర్శించి ఎస్400 సిస్టమ్స్ తనిఖీ చేశారు. కొత్తగా వచ్చే క్షిపణి విధ్వంసక వ్యవస్థను రాజస్థాన్?లో ఏర్పాటు చేయబోతున్నారు. గతంలో ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్ 400 క్షిపణి విధ్వంసక వ్యవస్థను ధ్వంసం చేసేందుకు పాకిస్తాన్ ప్రయత్నించింది. పంజాబ్, గుజరాత్లోని ఎస్400 డిఫెన్స్ సిస్టమ్స్ పై దాడికి విఫలయత్నం చేసింది. ఈ సిస్టమ్స్ వల్ల పాకిస్తాన్లోని వైమానిక స్థావరాలు సురక్షితం కాదని ఆ దేశం భావించింది. దీంతో స్థావరాల్ని మార్చేసినట్లు సమాచారం.

# బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యం

**-తూప్రాన్‌లో భారీ ర్యాలీ, మానవహారం**




**తూప్రాన్ ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
బాల్య వివాహాలు సమాజానికి శాపంగా మారుతున్న నేపథ్యంలో, వాటి నివారణ కోసం ప్రజల్లో చైతన్యం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.
మున్సిపల్ కార్యాలయం నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం నర్సాపూర్ చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేసి బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు.
ఈ కార్యక్రమానికి తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేందర్ గౌడ్ మరియు ఆర్డీఓ జయచంద్ర రెడ్డి,తూప్రాన్ ముఖ్య అతిథితులుగా హాజరై మాట్లాడుతూ, "బాల్య వివాహం ఒక సామాజిక దురాచారం మాత్రమే కాదు, అది చిన్నారుల భవిష్యత్తును నాశనం చేసే నేరం. ప్రతి బాలికకు చదువు, ఆరోగ్యం, స్వేచ్ఛతో జీవించే హక్కు ఉంది. తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులో వివాహం చేయకుండా, ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలి" అని తెలిపారు. అలాగే ఎంఆర్ఓ, మున్సిపల్ కమిషనర్, గణేష్ రెడ్డి,ఎంపీడీఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడం, విద్య మధ్యలో ఆగిపోవడం, భవిష్యత్తు అవకాశాలు కోల్పోవడం వంటి అనేక సమస్యలు తలెత్తుతాయని వివరించారు.
ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామ స్థాయిలో బాల్య వివాహాలను గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజం మొత్తం కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం నినాదాలు మరియు కోటేషన్స్
"చిన్నారి చేతిలో పుస్తకం ఉండాలి... పెళ్లి తాళి కాదు"
"బాల్యం అనేది కలలు కనడానికి... పెళ్లి బంధంలో పడడానికి కాదు"
"చదువు అమ్మాయికి ఆభరణం... బాల్య వివాహం కాదు"
"బాల్య వివాహం ఆపితేనే సమాజానికి మంచి భవిష్యత్తు"
"చిన్న వయసులో పెళ్లి కాదు... పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలి"
"బాలికను చదివించండి -- దేశ భవిష్యత్తును నిర్మించండి"
"బాల్య వివాహం నేరం... దాన్ని అరికట్టడం మన కర్తవ్యం"
"పిల్లల హక్కులను కాపాడుదాం -- బాల్య వివాహాలను నిర్మూలిద్దాం"
"ఒక బాలిక చదివితే ఒక కుటుంబం ఎదుగుతుంది"
"బాల్య వివాహం జీవితాన్ని ఆపుతుంది... విద్య భవిష్యత్తును నిర్మిస్తుంది"

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

-మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడి
-ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తి
-సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు.
-విద్యార్థులు తమ ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం





**హైదరాబాద్,**

తెలంగాణలో పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం వెల్లడించింది. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేయనున్నట్లు సమాచారం. మార్చి 14 నుంచి ప్రారంభమైన ప్రధాన పరీక్షలు ఈ నెల 13న పూర్తయ్యాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాశారు. ఈ నెల 23వ తేదీతో జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తయింది. మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేస్తామని ముందు నుంచి చెబుతున్నా... తాజాగా ఈనెల 29న విడుదల చేసేందుకు రంగం సిద్ధమైంది. దీంతో పరీక్షల విభాగం అన్ని ఏర్పాట్లు చేసింది.

## నేడు బెంగాల్లో రెండోదశ పోలింగ్

- భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- మొత్తం 142 స్థానాలకు ఎన్నికలు
- రంగంలో 1448 మంది అభ్యర్థులు
- ఓటుహక్కు వినియోగించుకోనున్న మూడు కోట్ల మంది ప్రజలు



**కోల్‌కతా,**

పశ్చిమ బెంగాల్‌లో బుధవారం జరగనున్న రెండో దశ పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. రాష్ట్రంలో మొత్తం 294 శాసనసభ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయ్యింది. మిగిలిన 142 స్థానాల్లో బుధవారం రెండో దశ పోలింగ్ జరగనుంది. ఈ 142 స్థానాల్లో గత ఎన్నికల్లో టీఎంసీనే 123 చోట్ల విజయం సాధించగా.. భాజపా 18, ఇండియన్ సెక్యులర్ ఫ్రంట్ ఒకచోట గెలిచాయి. అయితే, పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటుబాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనల నేపథ్యంలో ఈసీ అప్రమత్తమైంది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏకు సూచించింది. రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఓ ఇంట్లో అనేక నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన ఎన్ఐఏ, ముమ్మర దర్యాప్తు చేపట్టింది.

## తెలంగాణలో పెరిగిన ఎండల తీవ్రత

మొదటి తరువాయి

హీట్‌వేవ్ కొనసాగుతున్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం కూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును వినియోగించినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యుత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్ధభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది. గత ఏడాది అత్యధికంగా విద్యుత్తు వినియోగం జూన్‌లో రికార్డు అయ్యింది. 2025 జూన్‌లో ఓ రోజు గరిష్టంగా సుమారు 242.77 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. 2024లో గరిష్టంగా 250గిగావాట్ల విద్యుత్తును మే నెలలో వాడారు. ఇక 2023లో సెప్టెంబర్‌లో సుమారు 243.27 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. ఈ ఏడాది వేసవిలో ఎండలు మండనున్నట్లు ఐఎండీ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది గరిష్టంగా 270 గిగావాట్ల విద్యుత్తు వినియోగం జరిగే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ నిపుణులు చెబుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెంపు

మొదటి తరువాయి

పశ్చిమాసియాలో తలెత్తిన ఘర్షణల కారణంగా చమురు ఉత్పత్తి ధరలు, పంప్ ధరల మధ్య వ్యత్యాసం పెరగింది. దీంతో ఇంధనం రిటైలర్లు ప్రతిరోజూ రూ.2,400 కోట్ల మేర నష్టాలను చవిచూస్తున్నారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారంతో పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పూర్తికాగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం అనివార్యమని బలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీనిపై పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో 'ప్యానిక్ బైయింగ్' జరుగుతున్నట్టు తెలుస్తోందని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితి గురించి రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నామని, రిటైల్ ఔట్‌లెట్స్‌ను మానిటర్ చేస్తున్నామని, అవసరమైన సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, స్టాక్ అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఎలాంటి డ్రైఔట్‌లు లేవని చెప్పారు. 'తగినన్ని ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ సరఫరాలు మావద్ద ఉన్నాయి. ధరలు కూడా నిలకడగా ఉన్నాయి. రేట్లలో ఎలాంటి పెరుగుదల లేదు' అని వివరించారు. వదంతులు నమ్మవద్దని కోరారు.

## ఫ్యూచర్ కోసమే...సిటీ నిర్మాణం

మొదటి తరువాయి

అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ భవనం, ఆక్టోపస్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, కుత్బుల్లాపూర్ డీసీపీ కార్యాలయాలను ప్రారంభించారు. గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికీ సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో చాలా మంది నేతలు హైదరాబాద్ అభివృద్ధిని కొనసాగించారని చెప్పారు. ఇప్పుడు నాలుగో నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. జపాన్, జర్మనీ, సింగపూర్ వంటి దేశాల్లోని అత్యాధునిక నగరాల తరహాలో, భారత్‌లోనే నాలుగో నగరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. 60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణం జరుగుతోందన్నారు. మనకున్న అద్భుతమైన ఆర్‌ఆర్‌ఆర్, ఐటీ ఎగుమతులు, కోవిడ్ వ్యాక్సిన్ తయారీలో మన ఘనతలే ఈ నగరానికి స్ఫూర్తి అని తెలిపారు. ఫ్యూచర్ సిటీ కోసం భూములిచ్చిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. ఈ నగర నిర్మాణానికి సహకరించే వారు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. వచ్చే జూన్ నెలలో ఫ్యూచర్ సిటీ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని తెలిపారు. సిటీ నిర్మాణానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని.. ప్రపంచంతో పోటీపడేలా నిర్మిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూన్ 2వ తేదీ లోపు ఫ్యూచర్ సిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. గతంలో హైటెక్ సిటీ అంటే అవహేళన చేశారని.. ఏ నగరానికీ లేని ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్‌కు ఉందన్నారు. మూడు కొవిడ్ వ్యాక్సిన్లు తెలంగాణలోనే ఉత్పత్తి అయ్యాయని గుర్తు చేశారు. యుద్ధ విమాన సర్వీస్ సెంటర్లూ హైదరాబాద్‌లో ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడేటా ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి



అన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం ఒక నగరం కాదు, ఇది రాబోయే తరాల తలరాతను మార్చే అద్భుతమన్నారు. ఈ నగర నిర్మాణం అంత సులభం కాదు. ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజల భాగస్వామ్యం ఉంటేనే ఇది సాధ్యమవుతుంది. ఫ్యూచర్ సిటీలో కలవాలనుకునే గ్రామాలు... గ్రామ సభల్లో తీర్మానం చేసి ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. భవిష్యత్ తరాలకు అద్భుత నగరంగా ఫ్యూచర్ సిటీ విలసిల్లుతుందన్నారు. ఫ్యూచర్ సిటీ పరిధి గ్రామాల సర్పంచ్‌ల వివరాలు తెప్పించుకోవాలి. తమ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో సభలు పెట్టి తీర్మానాలు చేసి.. కలెక్టర్, మంత్రికి పంపాలి. ఆయా గ్రామాలను ఫ్యూచర్ సిటీలో భాగం చేసే చర్యలు చేపడతాం. ఆదర్శ నగరాలతో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతాం అని సీఎం అన్నారు. ఇకపోతే కేంద్రం దేశవ్యాప్తంగా ఏడు బులెట్ ట్రైన్లను ప్రకటిస్తే.. అందులో మూడు మన రాష్ట్రానికే రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్ కేంద్రంగా ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలను అనుసంధానిస్తూ బులెట్ రైళ్లు పరుగులు తీయబోతున్నాయని చెప్పారు. కేవలం రైళ్లే కాదు.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో భారీ బస్సు టెర్మినల్‌ను కూడా మనం నిర్మించుకోబోతున్నామని రేవంత్ తెలిపారు. మెట్రో, బులెట్ ట్రైన్, అత్యాధునిక బస్ టెర్మినల్.. ఇవన్నీ ఒకే చోట ఏర్పాటు కాబోతున్నాయన్నారు. త్వరలోనే రంగారెడ్డి జిల్లా ఒక మహా అద్భుతానికి సాక్ష్యం కాబోతోందని చెప్పారు. తాను కూడా ఈ గడ్డ నుండే ఊరికి వెళ్తాను.. అందుకే మీపై ఉన్న అభిమానంతో, ఈ ప్రాంత భవిష్యత్తు కోసం అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఫ్యూచర్ లేనివాడు ఫ్యూచర్ సిటీ అంటున్నాడని కొందరు అంటున్నారు... నా మీద ఏడ్చే వారికి నేను చెప్పేది ఒక్కటే.. మీరు ఏడ్చుకుంటూనే ఉండండి, నేను నా పని చేసుకుంటూనే పోతా.. మీ ఏడుపే నా చెవులకు వినిపించే మధుర సంగీతం అని రేవంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు మహేందర్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎంపి వేం నరేందర్ రెడ్డి, డిజిపి శిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపై పోరాటం కొనసాగిస్తాం

### రాజ్‌ఘాట్ వద్ద ఆప్ నేతల ప్రతిజ్ఞ



**న్యూఢిల్లీ**

ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా మంగళవారం రాజ్‌ఘాట్‌ను సందర్శించారు. మహాత్మా గాంధీ స్మారకం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ మాజీ సీఎం అతిశీ మర్లెనా, ఆప్ ఎమ్మెల్యేలు, పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. మహాత్ముడి అడుగుజాడల్లో నడుస్తూ అవినీతిపై పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రశ్నిస్తే.. జైలుకేనా?

మొదటి తరువాయి



ఆయనతో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను కూడా కలిసి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ హరీష్ రావు, రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫేక్ పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోకుండా, ఆధారాలతో ఫిర్యాదు చేసిన క్రిశాంక్‌ను అరెస్ట్ చేయడం కక్షసాధింపే అని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు, సీట్లు, కమిషన్లతో అణచివేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. నియంతలా వ్యవహరిస్తున్న సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తుతం నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. క్రిశాంక్‌పై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేయడంపై మెజిస్ట్రేట్ కూడా పోలీసులను ప్రశ్నించారని పేర్కొన్నారు. అంగన్‌వాడీ ఫోన్ల కుంభకోణం, టెస్ట్ పేపర్ లీక్, హెచ్‌సీయూ గచ్చిబౌలి భూములు, సోమ్ డిస్టిలరీస్ వ్యవహారం, మిస్ వరల్డ్ పోటీల వివాదం వంటి అంశాలను ప్రస్తావించినందుకే క్రిశాంక్‌పై వరుసగా కేసులు పెట్టారని హరీష్ రావు ఆరోపించారు. భారత పౌరులకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు లేదా అని ప్రశ్నించారు.

## ఇలాగైతే విమానాలను నడపలేం

మొదటి తరువాయి



ఏటీఎఫ్ ధరలు చమురు సంస్థలకు అందుబాటులో లేకుండా పెరిగాయి. ఒక కిలోలీటర్ చమురుకు దాదాపు రూ.2 లక్షల వరకు ఖర్చవుతోంది. పశ్చిమాసియాలో క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. సాధారణంగా ఎయిర్ లైన్స్ సంస్థల వ్యయంలో 30,40 శాతం ఇంధనానికి ఖర్చవుతుంది. కానీ, ప్రస్తుతం పరిస్థితుల్లో ధరల పెరుగుదలవల్ల ఈ ఖర్చు 55,60 శాతం పెరిగింది. అందుకే కేంద్రం త్వరగా జోక్యం చేసుకుని ధరలు తగ్గించాలని ఎఫ్ఐఏ కేంద్రాన్ని కోరుతోంది. ఏటీఎఫ్ పై ప్రస్తుతం విధిస్తున్న 11 శాతం పన్నును తగ్గించాలని, అలాగే, రాష్ట్రాలు విధించే వ్యాట్ కూడా తొలగించాలనిల కేంద్రాన్ని కోరుతున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 25 శాతం వరకు వ్యాట్ ఉన్న సంగతిని ఎఫ్ఐఏ ప్రస్తావిస్తోంది. అలాగే, ఇంధన ధరల్లో స్థిరత్వం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నాయి. ధరల స్థిరీకరణకు ఒక ప్రత్యేక వ్యవస్థ ఉండాలని ఎఫ్ఐఏ కోరుతోంది. ఇంధన ధరల పెరుగుదల వల్ల అనేక మార్గాల్లో విమానాలు నడపడం ఆయా సంస్థలకు భారంగా మారుతోంది. అంతేకాదు.. కొన్ని రూట్లలో విమాన సర్వీసుల్ని తగ్గించడం, రద్దు చేయడం చేస్తున్నాయి. ఫ్యుయల్ ధరలు పెరిగితే, అంతిమంగా విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి.

## ఇరాన్ పతనమైంది..

మొదటి తరువాయి

చమురు సరఫరాకు కీలకంగా మారింది. పాశ్చాత్య దేశాలు ఇరాన్ చమురుపై ఆంక్షలు విధించడంతో ఆయా దేశాల సరుకుల రవాణాపై ఇరాన్ నిషేధం విధిస్తూ, హోర్ముజ్‌ను చెక్ పాయింట్గా వాడుకుంటోంది. అయితే, ఈ ప్రాంతాన్ని, ప్రపంచ వ్యాపారాన్ని అడ్డుకోవడం తమ ఉద్దేశం కాదనేది ఇరాన్ మాట. కానీ, హోర్ముజ్‌ను తమ అధీనంలో ఉంచుకోవడం హక్కని చెబుతోంది. మరోవైపు ఇరాన్‌కు నాయకత్వ లేమి సమస్య ఉందని ట్రంప్ భావిస్తున్నారు. చర్చల్లో ఈ అంశం ప్రతికూలంగా మారిందన్నారు. మరోవైపు ఇరాన్ యుద్ధానికి ముగింపు పలికే అంశంలో ఇరాన్ ప్రతిపాదనల్ని ట్రంప్ తోసిపుచ్చే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇరాన్?తో చర్చల అంశంలో ఇంకా ఎలాంటి ముందడుగు పడటం లేదు.

## తెలంగాణ కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం



**హైదరాబాద్ :**

రాష్ట్ర కొత్త డీజీపీగా సీవీ ఆనంద్ నియమితులయ్యారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆనంద్‌ను డీజీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, ఈ నెలాఖరతో శివధర్ రెడ్డి పదవీకాలం ముగయనున్నది. ఆయన స్థానంలో ఆనంద్ బాధ్యతలు చేపట్టనున్నారు.రాష్ట్రం నుంచి ఐదుగురి పేర్లు యూపీఎస్సీకి పంపగా వారిలో అర్హులైన ముగ్గురి పేర్లను యూపీఎస్సీ రాష్ట్రానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. యూపీఎస్సీ నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీవీ ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్యా మిశ్రా పేర్లు వచ్చాయి. ఈ నెల 31న ప్రస్తుత డీజీపీగా ఉన్న బీ శివధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేస్తుండగా.. ఆయన స్థానంలో పూర్తిస్థాయి డీజీపీగా సీవీ ఆనంద్ పేరు ప్రకటించారు.

## ప్రధాని మోదీ.. గోల్డెన్ గోల్



**న్యూఢిల్లీ,**

నరేంద్ర మోదీ సిక్కిం రాష్ట్ర రాజధాని గ్యాంగ్‌టక్‌లో సందడి చేశారు. యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడుతూ ఉల్లాసంగా గడిపారు. సిక్కిం రాష్ట్ర అవతరణ జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వేడుకలు జరుగుతున్నాయి. మంగళవారం జరగబోయే ముగింపు వేడుకల కోసం ప్రధాని గ్యాంగ్‌టక్ చేరుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఫుట్‌బాల్ ఆడారు. సిక్కిం 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్న ప్రధాని మంగళవారం ఉదయం అక్కడి క్రీడాకారులతో కలిసి సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. ఈ ఆటకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. గ్యాంగ్‌టక్‌లో యువ మిత్రులతో కలిసి ఆడడం చాలా ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ప్రధాని స్పోర్ట్స్ దుస్తుల్లో పిల్లలతో కలిసి ఆనందంగా ఫుట్‌బాల్ ఆడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సిక్కిం 50వ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ముగింపు కార్యక్రమానికి మోదీ హాజరై.. రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. ఆ రాష్ట్రం భారత యూనియన్‌లో చేరి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రోడ్‌షోలో పాల్గొన్నారు. అధికారిక కార్యక్రమాలకు ముందు గ్యాంగ్‌టక్‌లో యువతతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలు, వీడియోలను ప్రధాని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకోవడంతో అవి వేగంగా వైరల్ అయ్యాయి. యువతతో కలిసి క్రీడల్లో పాల్గొనడం తనకు ప్రత్యేక అనుభూతినిచ్చిందని ప్రధాని పేర్కొన్నారు. 'గ్యాంగ్‌టక్‌లో ఉదయం యువ స్నేహితులతో కలిసి ఫుట్‌బాల్ ఆడడం చాలా ఎనర్జీ ఇచ్చిందని మోదీ పేర్కొన్నారు. కాగా, సిక్కింలో ప్రధాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయబోతున్నారు. సిక్కింలో రహదారుల కనెక్టివిటీ, ఆరోగ్యం, టూరిజం, విద్య, నగర అభివృద్ధి సహా వివిధ రంగాల్లో రూ.4,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు.

# సంపాదకీయం

## భూసేకరణలతో రైతుల గుండెల్లో రైళ్లు !



రాజధాని అమరావతికి ఇప్పటికే 32వేల ఎకరాలు సేకరించారు. మరో దశలో భూసేకరణకు సిద్దం అవుతున్నారు. ఇప్పటి వరకు సేకరించిన భూములకు సంబంధించి రైతులకు సరైన పరిహారం దక్కలేదు. ప్లాట్లు కూడా దక్కలేదు. కౌలు కూడా అరకొరగా అందచేస్తున్నారు. అయినా రైతులు రాజధాని కోసం సర్వస్వం త్యాగం చేశారు. మరిన్ని భూములు సేకరించే ప్రయత్నంలో కొంత వ్యతిరేకత తప్పడం లేదు. మూడు పంటలు పండే, కృష్ణా పరివాహక భూములు ఇవ్వడం సాధ్యం కాదని అంటున్నారు. రైతులకు మంచి ధరలు ఇచ్చి కొనడంలో కూడా సర్కార్ మీనమేషాలు లెక్కిస్తోంది. గతంలో ఇచ్చిన భూముల రైతులకు పెద్దగా దక్కింది కూడా లేదు. ఇప్పుడది చాలదన్నట్టు 65వ నెంబరు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా 189 కిలోమీటర్ల పొడవున 250 మీటర్ల వెడల్పుతో ఔటర్ రింగురోడ్డు ఒఆర్ఆర్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో గుంటూరు, ఎన్‌టిఆర్, పల్నాడు, కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ప్రభావిత ప్రాంతాల రైతులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పరిటాల నుండి ఇబ్రహీంపట్నం వరకూ కృష్ణానదికి సమీపంగా ఒఆర్ఆర్ నిర్మిస్తామంటూ అక్కడి భూయజమానులతో ఇటీవల అధికారులు చెప్పారు. దీంతో ఇప్పటికే మూడుసార్లు భూసేకరణ కింద భూమిని కోల్పోయామనీ, ప్రభుత్వానికి ఇంకెన్నిసార్లు భూములివ్వాలని రైతులు అభ్యంతరం తెలిపారు. మరోమారు భూసేకరణ పిడుగు పడడంతో వారు ఆందోళనలో ఉన్నారు. దేశంలో అనేక ముఖ్య నగరాల్లో ఒఆర్ఆర్, జాతీయ రహదారులు 70 మీటర్ల వెడల్పుతో నిర్మించగా అమరావతి రింగురోడ్డును 250 మీటర్ల వెడల్పుతో నిర్మించే ప్రతిపాదన సరికాదు. రైతుల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ) డిపిఆర్ కూడా సిద్ధం చేసి, ముందుకు పోతుండడం రైతుల ప్రయోజనాలు దెబ్బతీయడమే. వారికి భూమికి భూమి ఇచ్చివుంటే సమస్యలు వచ్చి ఉండేవి కావు. రాజధాని నిర్మాణం, పట్టణాభివృద్ధి పేరిట రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్ర ఒత్తిళ్లకు గురిచేయడం సరైన పద్ధతికాదు. అమరావతి కోసం తొలి దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతులకు డెవలప్ చేసిన ప్లాట్లు ఇప్పటికీ ఇవ్వలేదు. భూ యజమానులకు కౌలు, పేదలకు పింఛన్లు సరిగా అందడం లేదు. ఇబ్బందులిలా వుండగానే ఏలినవారు రెండవ దశ, అనంతరం మరింత విస్తరించడానికి భూములు సమీకరిస్తామని ఊరూరా తిరుగుతుంటే అన్నదాతల గుండెలు అదురుతున్నాయి. అదేపనిగా వేల ఎకరాలు సేకరించడం వెనక రియల్ మోసం ఉందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తొలుత రాజధాని కోసం ప్రతిపాదించిన భూమితో సరిపెట్టుకోకుండా మరోమారు భూసేకరణకు దిగారు. ఇప్పుడు ఓఆర్ఆర్ ప్రతిపాదిస్తున్న మండలాలు, గ్రామాల పరిధిలో భూములు చాలా విలువైనవి. రైతులు, కూలీల జీవనం వాటిపైనే ఆధారపడి ఉంది. ఆ భూముల విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల నుండి రెండుకోట్ల వరకూ ఉంటుంది. భూములు కోల్పోయే రైతులకు వ్యక్తిగతంగా నోటీసులు ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో సచివాలయాల ముందు భూముల సేకరణకు సంబంధించి సర్వే నెంబర్లు, ఎల్‌పి నెంబర్లు సేకరించే భూమి విస్తీర్ణం వంటి వివరాలతో నోటీసులు అతికించారు. ఇందులో ఏ రైతు భూమిని ఎంత విస్తీర్ణం ప్రభుత్వం సేకరించబోతోంది వంటి వివరాలు రైతుల వారీగా లేకపోవడంతో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం పత్రికల్లో చేసిన ప్రకటన, సచివాలయాల్లో వేలాడదీసిన పత్రాలు పారదర్శకంగా లేకపోవడంతో రైతులు భయాందోళనల్లో ఉన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామసభలు జరిపి సామాజిక ప్రభావ అంచనా వివరించి రైతులు, ప్రజల సమ్మతి పొందడం అవసరం. అటువంటి చట్టబద్ధమైన పక్రియ అమరావతి ఔటర్‌రింగు రోడ్డు ప్రతిపాదిత గ్రామాల్లో ఇప్పటి వరకూ ఎక్కడా చేపట్టకపోవడం ప్రభుత్వానికి తగదు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉన్న భూముల రేటుకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వాలన్న రైతుల కోర్కె ఎంతో సమంజస మైనది. నయాయబద్ధమైనది కూడా. ఆ ప్రాంతం అభివృద్ధి చెందితే భూముల విలువలు ఎంతగానో పెరుగుతాయని భూ సమీకరణకు రైతులను అంగీకరింపజేయడానికి చెప్పిన ఏలికలు ఆ రైతులకు ఇప్పటి మార్కెట్ విలువనైనా పరిహారంగా చెల్లించలేదు. ఆర్ఆర్‌లో భూమి కోల్పోతున్న ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 71 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించారు. కొత్తగా జాతీయ రహదారి వేయాలనుకున్న ప్రాంతం కృష్ణానది బఫర్‌జోన్లో ఉందని, గతంలో వరదలు వచ్చిన సమయంలో పెద్దఎత్తున ముంపునకు గురయ్యాయని, నీటి ఒత్తిడి కూడా ఎన్‌టిఆర్ జిల్లావైపు ఉంటోందని, వరదలు వచ్చిన సమయంలో నష్టం ఎక్కువగా ఉండటంతోపాటు రోడ్డుకు దక్షిణభాగంలో ఉండే గ్రామాలన్నీ మునిగిపోతాయని ధర్మాసనం ఎదుట మొరపెట్టుకున్నారు. అన్నదాతల వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన పూర్తి వివరాలు కోర్టుకు సమర్పించాలని ఆర్అండ్‌బి, జలవనరులు, ఎన్‌హెచ్ఎఐ అధికారులను ఆదేశించింది. అభివృద్ధి పేరిట భారీగా భూములు గుంజుకుంటున్న ప్రభుత్వం ఇప్పటికైనా విచక్షణతో వ్యవహరించడం అవసరం. ఒఆర్ఆర్ ను 70 మీటర్లకే పరిమితం చేయడం విజ్ఞతగా ఉంటుంది. భూమి కోల్పోయే రైతులను, నష్టపోయే ప్రజలను భాగస్వాములను చేసి వారి ఆమోదంతోనే ముందుకు వెళ్లడం అన్ని విధాలా మంచిది. అలాగే భూములు కావాల్సి వచ్చినప్పుడు బహిరంగ మార్కెట్ ధరలు చెల్లించి సేకరించడం అవసరం. అంతేగానీ రైతులను మహ్యా పెట్టి, వారిని కూలీలుగా దిగజార్చే చర్యలు మాత్రం సహించరానివి.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి..

### తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్..



**తూప్రాన్ ఏప్రిల్ 28,(మహాప్రభ)**
శ్రీ కూర్మ నారసింహస్వామి కృపాకటాక్షాలు ఆశీస్సులు అందరిపై ఉండాలని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగాకృష్ణ పేర్కొన్నారు. ఈనెల 29 30వ తేదీలలో రామాలయం సమీపంలోని శ్రీకూర్మనరసింహస్వామి కళ్యాణోత్సవం జయంతి వేడుకల్లో భక్తులందరూ పాల్గొని స్వామివారి స్వామివారి ఆశీస్సులు పొందాలని అతి పురాతనమైన మహిమగల స్వామివారిని దర్శించుకోవాలని వాడుకోరారు నిర్వాహకులు కంటాయపాలెం వేణుగోపాల్ మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ పాల్గొన్నారు

## ఉత్సవాలకు ముస్తమవుతున్న నరసింహ స్వామి దేవాలయం..

### -తూప్రాన్ లో స్వయంభుగా వెలిసిన అతి పురాతనమైన దేవాలయం..







**తూప్రాన్ ఏప్రిల్ 28,(మహా ప్రభ)**
తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని రామాలయం సమీపంలో కిష్టాపూర్ రోడ్డులో స్వయంభుగా వెలసిన శ్రీ కూర్మా నరసింహ స్వామి దేవాలయం స్వామి వారి జయంతి కళ్యాణ మహోత్సవం ఈనెల 29 నుండి రెండు రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.. కొన్ని వందల సంవత్సరాల క్రితం వెలిసిన స్వయంభు కూర్మనాలసింహస్వామి దేవాలయం ప్రత్యేక విశిష్టత కలిగిన దేవాలయం గుండుకు వెలసిన ఉత్తర దక్షిణ స్వామివారిని దర్శించుకుని ఎందరో భక్తులు ఉన్నత శిఖరాలకు చేరారు.. కోరిన కోరికలు తీర్చే స్వయంభు నరసింహులుగా వెలసిన స్వామి వారిని తూప్రాన్ పరిసర గ్రామ ప్రజలు దర్శించుకుంటున్నారు 29 30 తేదీలలో సుదర్శన హోమం స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఓడిబియ్యము అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గ్రామ ప్రజలు తెలిపారు..

## జాతీయ రహదారి పై లారీ, ఆర్టీసీ బస్సు ఢీ..

### ముగ్గురి పరిస్థితి విషమం




**నర్సాపూర్,ఏప్రిల్ 28 (మహాప్రభ)**
నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు గాయపడ్డారు. న్‌ణ నుంచి మెదక్ వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు.. ముందు వెళ్తున్న ధాన్యం లారీని ఓవర్‌టేక్ చేయబోయి వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాద సమయంలో బస్సులో ఉన్న ముగ్గురి పరిస్థితి విషమం గా ఉంది. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## శివంపేట మండలంలో పలు గ్రామాల్లో 'ఇందిరమ్మ' గృహప్రవేశాలు



**శివంపేట, ఏప్రిల్ 28 (మహాప్రభ):**
నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తూ శివంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు అట్టహాసంగా జరిగాయి. కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో లచ్చిరెడ్డిగూడెం, గోమారం, చండి తదితర గ్రామాల్లో గృహప్రవేశాలు జరిగాయి. రాజిరెడ్డి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు చింతల వెంకటరామిరెడ్డి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య...



**పాపన్నపేట ఏప్రిల్ 28( మహా ప్రభ )**
మద్యం మత్తులో క్షణికావేశంలో ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నాగ్సాన్ పల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన కాగితాల జహంగీర్(39) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.గత కొన్ని రోజులుగా ప్రతి రోజు మద్యం సేవించి ఇంటికి వస్తున్నాడు.తాగుడుకు బానిస మారడంతో చిన్నపాటి అప్పులు పెరిగి అవి ఎలా తీర్చాలో తెలియక మనస్తాపం చెందుతున్నాడు.ఈ క్రమంలో సోమవారం రాత్రి సమయంలో మద్యం సేవించి ఓ దావత్ లో భోజనం చేసి ఇంటికి వచ్చాడు.రాత్రి ఇంటి బయటే నిద్రించాడు.మంగళవారం ఉదయం పొలం వద్ద ఉన్న ఓ చెట్టుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని అటుగా వెళ్లిన స్థానికులకు కనిపించాడు.స్థానికులు కుటుంబీకులు, పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించి మృతుడి తల్లి షాబేరా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.


## జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఘనంగా వీడ్కోలు .



**గడ్డి అన్నారం - 28 ఏప్రిల్ (మహాప్రభ)**
గడ్డిఅన్నారం అభివృద్ధిలో సేవలు ప్రశంసనీయం గ్రేటర్ మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ జి ఎం ఎం సి ఎల్ బి నగర్ జోన్ జోనల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన హేమంత్ కేశవ్ పాటిల్ ఐ ఎ ఎస్ తన పదవీ కాలాన్ని పూర్తి చేసుకుని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరుగా బాధ్యతలు స్వీకరించనున్న సందర్భంగా, గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జోనల్ కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వీడ్కోలు తెలిపారు. ఈ సందర్భంగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధికి హేమంత్ కేశవ్ పాటిల్ సేవలు ఎంతో విలువైనవని అన్నారు. డివిజన్‌లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు వారు అందించిన సహకారం, మార్గదర్శకత్వం ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరుగా కొత్త బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వానిపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, నర్సింహా గుప్తా, నాయికోటి పవన్, కళ్లెం నవ జీవన్ రెడ్డి మరియు ఇతర రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మండల సర్పంచుల ఆవేదన

### 15వ ఫైనాన్స్ నిధుల వినియోగంపై అడ్డంకులు





**నిజాంపేట్, ఏప్రిల్ 28: (మహాప్రభ)**
నిజాంపేట్ మండలానికి చెందిన 13 మంది సర్పంచులు మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ మరియు డిపిఓను కలిసి 15వ ఫైనాన్స్ కమిషన్ నిధుల విడుదలపై వినతి పత్రం సమర్పించారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన (పి ఎఫ్ ఎం ఎస్) ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు జమ చేసినప్పటికీ, వాటిని గ్రామ మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధుల వినియోగానికి సంబంధించిన నిబంధనలపై గ్రామ సెక్రటరీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడం ప్రధాన సమస్యగా సర్పంచులు పేర్కొన్నారు. దీనితో పాటు ఎంపీడీవో మరియు కార్యాలయ సిబ్బంది జాప్యం కారణంగా నిధులు ఖాతాల్లోనే నిలిచిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సర్పంచులు నాలుగు నెలలు పూర్తి చేసుకున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అనేక అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. అయితే ఆ పనులకు సంబంధించిన బిల్లులు విత్‌డ్రా చేసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని, అయితే నిధుల వినియోగంలో ఉన్న సమస్యలు తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సర్పంచులు వాపోయారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ తక్షణమే స్పందించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మండల సర్పంచులు విజ్ఞప్తి చేశారు.

# కూకట్‌పల్లిలో 'సాఫ్ట్ మీడియా అకాడమీ'పై మోసం ఆరోపణలు

**-- విద్యార్థుల ఫిర్యాదు**




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 29:(మహ ప్రభ)** కూకట్‌పల్లిలో "సాఫ్ట్ మీడియా అకాడమీ" పేరుతో నిర్వహిస్తున్న విద్యాసంస్థపై విద్యార్థులు మోసం ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంస్థ విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో ఫీజులు వసూలు చేసి, సంవత్సరాలు గడిచినా పరీక్షలు నిర్వహించకుండా వారి భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిందని బాధితులు ఆరోపిస్తున్నారు. విముక్త చిరుతల కచ్చి పార్టీ అధికార ప్రతినిధి తెలంగాణ శ్యామ్, తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టిపివైఎఫ్) అధ్యక్షుడు నగేష్ సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ సంయుక్తంగా మాట్లాడుతూ విద్యార్థులు న్యాయం కోసం ముందుకు వచ్చారని తెలిపారు. విద్యార్థులు యాజమాన్యాన్ని ప్రశ్నించగా, సంస్థ ప్రతినిధులు దురుసుగా ప్రవర్తించడంతో పాటు అసభ్య పదజాలం ఉపయోగించి, కులం పేరుతో దూషిస్తూ బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయని వారు చెప్పారు. ఈ వ్యవహారంలో మేనేజింగ్ డైరెక్టర్ పుష్పారెడ్డి మరియు సంబంధిత సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థులు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణ విచారణ చేపట్టి, విద్యార్థులకు న్యాయం చేయడంతో పాటు ఇలాంటి మోసపూరిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని విముక్త చిరుతల కచ్చి పార్టీ మరియు టిపివైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# గర్భిణీలకు ప్రోటీన్ కిట్ల పంపిణీ



**శివంపేట, ఏప్రిల్ 28(మహాప్రభ)** నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో శివంపేట్ మండలం గోమారం, బీజిలిపూర్, సికింద్లాపూర్ గ్రామాల్లో గర్భిణీలకు ప్రోటీన్ కిట్లను పంపిణీ చేశారు. తల్లి, శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. గర్భిణీలు సరైన పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన శిశువులు జన్మిస్తారని రాజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాళ్లను నిర్మూలించాలి

**-డిఎస్పీ శ్రీనివాసరావు**



**దేవరకొండ ఏప్రిల్ 28( మహాప్రభ )** దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మరియు కేజీబీవీ దేవరకొండ నందు మహిళల హక్కులపై బాల్యవివాహాల నిర్మూలనపై మారకద్రవ్యాలపై సైబర్ క్రైమ్ నేరాలపై. మిషన్ వాత్సల్య పథకం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలోఎంపీడీవో దానియేలు ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రకళ కేజీబీవీ సావిత్రి మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు అంజలి.తేజస్విని. మెడికల్ సూపర్ వైజర్ సఫీయా బేగం సూపర్వైజర్లు విజయలక్ష్మి చిట్టెమ్మ, రాధ ఎపిఎం విజయలక్ష్మి ఏఎన్ఎంలు విజయ. స్వాతి అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ప్రిన్సిపాల్ హరిప్రియ కళాశాల స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు

# చలి వేంద్రం .. ప్రారంభం




**పాపన్నపేట, ఏప్రిల్ 28 ( మహాప్రభ )** మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. దీనిని గ్రామ సర్పంచ్ కుమ్మరి పద్మ జగన్నాథం ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్,నాయకులు దుర్గాదాస్,భూమేష్,రాజు,సోమశేఖర్,ఎల్లప్ప,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా, బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన.

**-సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**
**-భరోసా కోఆర్డినేటర్ సామ్య.**




**మెదక్ జిల్లా -28ఏప్రిల్ (మహాప్రభ )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ డ్రీమ్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై, చట్టాలపై, తమ హక్కులపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన పొందారు.
ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, అనుచిత సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. లింగ వివక్షత పై మాట్లాడుతూ, అమ్మాయిలు, అబ్బాయిలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్య, ఉద్యోగం, అవకాశాలు, గౌరవం విషయంలో ఎటువంటి తేడా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, ప్రేమ, గౌరవంతో జీవించే హక్కు ఉందని తెలిపారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, ప్రమాద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# దేవరకొండ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

**- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ శుభాకాంక్షలు**



**దేవరకొండ ఏప్రిల్ 28 ( మహా ప్రభ)** దేవరకొండమున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమీషనర్ పూర్ణ చందర్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మరియు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో పాల్గొని,నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన మున్సిపాలిటీ నాలుగురు కో ఆప్షన్ సభ్యులను అభినందించి,శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.ఎన్నికైన సభ్యులు పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిల్ సభ్యులకు సలహాలు సూచనలు అందజేయాలని కోరారు.
కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన నాలుగురు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక్కరు ఇండిపెండెంట్, ఒక్కరు బీజేపీ కూడా మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో నాలుగు స్థానాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంది.

1. జనరల్ (జనరల్) – గార్లపాటి దామోదర్ S/o శివ లింగం
2. జనరల్ (మహిళా) – నేతాళ్ళ భాగ్యలక్ష్మి W/o శ్రీనివాసులు
3. మైనారిటీ (జనరల్) – వీణ. మైనోద్దీన్ S/o అమిరోద్దీన్
4. మైనారిటీ (మహిళా) – ఏకుల శిపోరమ్మ W/o సుదర్శన్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులను సూచించారు.
మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో మీ అనుభవం, నిబద్ధత పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు.
మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన కోసం మీరు చిత్తశుద్ధితో కృషి చేస్తారని నమ్ముతున్నాను. అభివృద్ధి పథంలో మీరు ముందుకు సాగేందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. మనందరం ఐక్యతతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం. మీ భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యలపై తొలి సమావేశం

**సైనిక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రతిపాదన**



**హైదరాబాద్, ఏప్రిల్ 28:(మహాప్రభ)** తెలంగాణ సైనిక సంక్షేమ శాఖ నూతన డైరెక్టర్ బ్రిగేడియర్ యన్.ఆర్. బాబు, మాజీ సైనికుల సమస్యలపై గౌరవ ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రిని మంగళవారం రోజున బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన నిర్వహించిన ఇదే తొలి సమావేశం కావడం గమనార్హం. మాజీ సైనికులకు ఉపాధి అవకాశాలు విస్తరించేందుకు తెలంగాణలో "మాజీ సైనిక కార్పొరేషన్" ఏర్పాటు చేయాలని బ్రిగేడియర్ బాబు ప్రతిపాదించారు. ఈ సంస్థ ద్వారా ఉపాధి కల్పనతో పాటు సంక్షేమ చర్యలు మరింత బలోపేతం అవుతాయని వివరించారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగాల్సిన రాజ్య సైనిక బోర్డు సమావేశం గత అనేక సంవత్సరాలుగా నిర్వహించబడకపోవడంతో, మాజీ సైనికులు మరియు వారి ఆధారితులకు సంబంధించిన పలు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని త్వరలో నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి , సానుకూలంగా స్పందించి, విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే రాజ్య సైనిక బోర్డు సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇంకా, సైనిక సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అలాగే మాజీ సైనికులకు (టి జి పి ఎస్ సి) పరీక్షల్లో కట్‌ఆఫ్ మార్కులను 40 శాతం నుంచి 30 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం అమలులోకి వస్తే మాజీ సైనికులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని వివరించారు. ఇతర పలు సమస్యలను కూడా ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకురాగా, అన్ని అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీనేష్ కుమార్, నోరి, పాల్గొన్నారు.

# రంగంపేట లో "రైతుల ముంగిట శాస్త్రవేత్తలు" కార్యక్రమం

**-సేంద్రీయ సాగుపై శాస్త్రవేత్తల సూచనలు**
**-పశువుల సంరక్షణపై కీలక సూచనలు**
**-పంట అవశేషాలు తగలబెట్టొద్దు**



**నర్సాపూర్ ఏప్రిల్ 28(మహాప్రభ):** నర్సాపూర్ నియోజకవర్గంలో కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో "రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంది సంగారెడ్డి వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల బోధన సిబ్బంది డాక్టర్ లక్ష్మణరావు, డాక్టర్ నీమ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ పంటలలో యూరియా మరియు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవ ఎరువులు, సేంద్రీయ పద్ధతులను అనుసరించాలని రైతులకు సూచించారు. డాక్టర్ నీమ మాట్లాడుతూ పంటల మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి ఆదా, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగుపై వివరించారు. కేవికే తునికి శాస్త్రవేత్త డాక్టర్ రవికుమార్ ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే పశువుల సంరక్షణపై కూడా సూచనలు ఇచ్చారు. వేసవి కాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా పశువులను ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు మాత్రమే బయటకు తీసుకెళ్లాలని, మధ్యాహ్నం సమయంలో షెడ్లలో ఉంచాలని తెలిపారు. షెడ్లపై తాటి ఆకులు లేదా గడ్డి వేసి చల్లగా ఉంచాలని సూచించారు. పంట అవశేషాలను తగలబెట్టకుండా వాటిని నేలలో కలపడం ద్వారా భూమి సారాన్ని పెంచుకోవచ్చని, గడ్డి తగలబెట్టడం వల్ల నష్టాలు ఉంటాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిట్టుకుల సురేష్, పశువైద్యాధికారి ప్రియాంక, హార్టికల్చర్ సిబ్బంది కీర్తన, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్వేతా కుమారి, ఏఈఓ రాజశేఖర్ గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## భరోసా బృందం అవగాహన కార్యక్రమాలు విస్తృతం మహిళలు, పిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి







**కామారెడ్డి ఏప్రిల్ 28 (మహాప్రభ)** 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కామారెడ్డి భరోసా బృందం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. సాంఘిక సంక్షేమ హాస్టల్, పృథ్వీమ్ ఫౌండేషన్ ట్రైనింగ్ నర్స్ సెంటర్, మార్కల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రం, కళాభారతి ప్రాంగణాల్లో జరిగిన ఈ కార్యక్రమాలకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలు, సిబ్బందికి లింగ సమానత్వం, భరోసా కేంద్రం సేవలు, అత్యవసర పరిస్థితుల్లో షీ టీంలను ఎలా సంప్రదించాలో వివరించారు. హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 121, డయల్ 100, సైబర్ నేరాల కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను తెలియజేశారు. అదేవిధంగా గృహ హింస రకాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించవద్దని సూచించారు. సైబర్ బెదిరింపులు, ఫోటో మార్ఫింగ్, మనీ స్వాపింగ్ వంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. భరోసా కోఆర్డినేటర్ కవిత, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో సుమారు 550 మంది పాల్గొన్నారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించడం, ముఖ్యంగా మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యమని భరోసా బృందం పేర్కొంది.

## మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు రాక ఆందోళన

**నర్సాపూర్,ఏప్రిల్ 28(మహాప్రభ):** మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు గత ఆరు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు విమర్శించారు. మంగళవారం చిలిపిచెడ్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు అందడం లేదని, ఇప్పటికే రావాల్సిన జీతాలు ఆరు నెలలుగా నిలిచిపోవడంతో వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయి వేతనాలను విడుదల చేయాలని, లేకపోతే కార్మికులను ఐక్యం చేసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పనిగంటలను పెంచే నిర్ణయం తీసుకోవడం కార్మికులకు అన్యాయం అని విమర్శించారు. నాలుగు కొత్త కార్మిక చట్టాలు అమలు చేయడం ద్వారా కార్మికుల హక్కులను పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం నుంచే పోరాడి సాధించిన 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేయడం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. కరోనా సంక్షోభ సమయంలోనే కొత్త కార్మిక చట్టాలను తీసుకురావడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వ కాలంలో ధనికులు మరింత సంపన్నులు అవుతుండగా, కార్మికులు మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాబోయే మే డే సందర్భంగా కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ, దేశవ్యాప్తంగా మే 1 నుంచి 7వ తేదీ వరకు మే డే వారోత్సవాలను నిర్వహించాలని కోరారు.



## డిప్యూటీ సీఎం సిపిఆర్వో మధుసూదన్ మృతి తీరని లోటు

-ఎమ్మెల్యే- నేనావత్ బాలు నాయక్.





**దేవరకొండ ఏప్రిల్ 28( మహాప్రభ )** మిర్యాలగూడపట్టణంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం సిపిఆర్వో, ఆత్మీయ మిత్రుడు మారబోయిన మధుసూదన్ మరణించిన విషయం తెలుసుకొని నేడు మిర్యాలగూడలో మారబోయిన మధుసూదన్ భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. మధుసూదన్ ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి సంస్థల్లో సీనియర్ జర్నలిస్టుగా విశేష సేవలందించారు. వృత్తి పట్ల అంకితభావం, నిఖార్సైన పాత్రికేయ విలువలు కలిగిన వ్యక్తిని కోల్పోవడం నాకు వ్యక్తిగతంగా, ప్రభుత్వానికి తీరని లోటు. నిరంతరం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన ఆయన మరణం అత్యంత బాధాకరం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మధుసూదన్ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది.వారితో పాటు ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సర్టిఫికెట్ సాధించిన పొట్ట శిల్ప



**దేవరకొండ ఏప్రిల్ 28( మహాప్రభ)** హైదరాబాద్ లోని సోమాజిగూడ కత్రియ హోటల్ లో జరిగిన కృత్రిమ మేధస్సు రంగంలో విజయాన్ని సాధించానని పొట్ట శిల్ప అన్నారు . ఆమె ఇటీవల AI కోర్సును విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికేట్ పొందానని ఆనందం తెలియపరచారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచంలో AI కి ఉన్న ప్రాముఖ్యతను గుర్తించి ఈ కోర్సును పూర్తి చేశానని తెలిపారు. భవిష్యత్తులో ఈ రంగంలో మరింత ముందుకు వెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.ఈసందర్భంగా ఆమెకు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు మరియు స్నేహితులు ఆమెను అభినందించారు.

# కామారెడ్డి జిల్లా అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలి

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క



**కామారెడ్డి ఏప్రిల్ 28 (మహాప్రభ)** ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్ , జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరా, సాగునీటి పరిస్థితి, సివిల్ సప్లై, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఎండాకాలంలో వడదెబ్బల నివారణ చర్యలు, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న 99 సంక్షేమ, అభివృద్ధి పథకాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని, గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథం లో ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎండాకాలం నేపథ్యంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రతి గ్రామానికి తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సాగునీటి అవసరాలను సమయానికి తీర్చాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేసి అర్హులందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తే జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో నిలుస్తుందని పేర్కొన్నారు. సివిల్ సప్లై వ్యవస్థలో లోపాలు లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన సరుకులు అందించాలని, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో వడదెబ్బల నివారణకు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ , మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమన్వయంతో జిల్లాలో సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులను సమర్థవంతంగా అమలు చేస్తే రైతులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికార యంత్రాంగం స్పందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి లో ఎండ తీవ్రతను అధిగమించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, గ్రామ పంచాయతీ, వివిధ శాఖల్లో, కార్యాలయాల్లో మంచి నీటి వసతి కల్పించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లా అభివృద్ధి లక్ష్యంగా అందరూ సమన్వయంతో పని చేయడం జరుగుతున్నదని తెలిపారు.

## రూ.10500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలి

-సామాజికవేత్త శ్రీనివాస్ గౌడ్



**దేవరకొండ ఏప్రిల్ 28 ( మహా ప్రభ )** ఫీజు రియంబర్స్మెంట్ పథకం ఎత్తివేసే ఆలోచనని ప్రభుత్వం విర మించుకోవాలి సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్
గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని మాట్లాడుతూ పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని 14 లక్షల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నధని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు ఏమిటని ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి నూతన వరవడితో ముందుకెళ్లి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద విద్యార్థులకు విద్యాపరంగ ముందుకు తీసుకెళ్తూ కాపాడే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్లు, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఫీజు రియంబర్స్మెంట్ పథకం ను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం



**కామారెడ్డి ఏప్రిల్ 28 (మహాప్రభ)** తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో విద్యార్థులు, దివ్యాంగుల కోసం సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో మంత్రి సీతక్క పాల్గొని అందజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ ఆలీ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షట్కర్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన 64 మంది దివ్యాంగులకు ద్విచక్ర వాహనాలు, బ్యాటరీ ట్రైసైకిళ్లు పలు సహాయక ఉపకరణాలను అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంపై కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని తెలిపారు. దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధిగా జీవించేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. విద్యార్థులకు దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారులు,ఎంపీ జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో వెనుకబడకుండా ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ట్రైసైకిళ్లు వారికి ఉపాధి అవకాశాలు మ,స్వయం ఆధారిత జీవనానికి తోడ్పడతాయని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పం వ్యక్తం చేశారు.దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పథకాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిత రామచంద్రన్, ఉమెన్స్ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ , ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మకు బోనాలు



**పాపన్నపేట ఏప్రిల్28( మహా ప్రభ )** యూసుఫ్ పేట గ్రామంలో మంగళవారం గంగమ్మ తల్లి దేవాలయం భక్తులతో జనసంద్రమైంది. గ్రామసర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ బాబు,వార్డు సభ్యులు ఆలయాన్ని సందర్శించి గ్రామ పురోహితుడు రమేష్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడంలో యూసుఫ్ పేట ఎప్పుడు ముందు ఉంటుందని, గ్రామస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని,గంగమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని అయన అమ్మవారికి మొక్కులు చెల్లించారు. సాయంత్రం మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన పెట్టుకొని,మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.తల్లిని దర్శించుకున్నారు. పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పులతో వీధులన్ని కోలాహాలంగా మారాయి. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్దలు సభ్యులు మహిళలు యువకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బంధుమిత్రులతో సందడి వాతావరణం నెలకొంది.

# జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు

-ఆర్డీవో రమాదేవి



**మెదక్ జిల్లా -28,ఏప్రిల్, (మహాప్రభ )** జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ఆర్డీవో రమాదేవి తెలిపారు.
మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీనివాస పెట్రోల్ పంపును తహసిల్దార్ లక్ష్మణ్ బాబు తో పరిశీలించడం జరిగినది.
అదే సమయంలో 12000 లీ. ఆయిల్ ట్యాంకర్ (8000-పెట్రోల్,4000-డీజిల్) రావడం జరిగినది.
**ప్రస్తుత పెట్రోల్ నిల్వ :** 29,232 లీ ఉన్నాయన్నారు
**ప్రస్తుత డీజిల్ నిల్వ :** 26,667 లీ. నిల్వ ఉన్నాయని, ప్రస్తుతం సరిపడా పెట్రోల్ మరియు డీజిల్ లభ్యత కలదు. కావున ఇట్టి విషయాన్ని వినియోగదారులు గమనించి కలత చెందే అవసరం లేదని కోరడం జరిగినది.అనంతరం మెదక్ మండలం రాజ్ పల్లి లోని పి ఏ సి యస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగినది. గన్ని సంచుల వివరాలు, తాగునీటి సౌకర్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగినది. కాగా ఇప్పటి వరకు 1200 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సిబ్బంది తెలిపారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

# బిజినెస్

## అనిల్ అంబానీ మరో 3 వేల కోట్ల ఆస్తుల జప్తు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28**

అనిల్ అంబానీకి చెందిన మరో రూ.3 వేల కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ). బ్యాంకులను మోసం చేసిన కేసులో మనీలాండరింగ్ జరిగిందంటూ ఆరోపిస్తున్న ఈడీ.. తాజాగా అనిల్ అంబానీ, ఆయన కుమారుడు అన్మల్ అంబానీలకు చెందిన రూ.3,034 కోట్ల విలువైన ఖాందాల ఫామ్‌హౌస్‌ను జప్తు చేసినట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి.మనీలాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద ఆస్తులను దుర్వినియోగం చేయడంతోపాటు బ్యాంకులను మోసం చేసిన కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేస్తున్నది. దీనిపై అడాగ్ ప్రతినిధి మాట్లాడుతూ..అనిల్ అంబానీ తల్లి కోకిలాబెన్ డీ అంబానీ ఆస్తులను కూడా జప్తు చేశారని పేర్కొన్నారు.ఆర్‌కామ్‌కు వ్యతిరేకంగా ఎస్బీఐ, పీఎన్‌బీ, బీవోబీ, ఎల్ఐసీలు నమోదు చేసిన కేసులపై ఇప్పటికే సీబీఐ ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసింది.

## తగ్గిన పసిడి ధరలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:**

పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి, వెండి ధరలు భారీగా పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు క్రూడాయిల్, డాలర్ మరింత బలోపేతం కావడం ధరలు దిగువముఖం పట్టాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1,800 తగ్గి రూ.1.54



లక్షలకు దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.1.56 లక్షలుగా ఉన్నది.పసిడితోపాటు వెండి ధర రూ.6,500 లేదా 3 శాతం తగ్గి రూ.2.44 లక్షల దిగువకు పడిపోయింది. బంగారం ధరలు మూడు వారాల కనిష్ఠ స్థాయికి పడిపోయినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 95.37 డాలర్లు లేదా 2 శాతం తగ్గి 4,586.50 డాలర్లకు పడిపోగా, వెండి 73 డాలర్లకు దిగొచ్చింది.

## మారుతి లాభంలో క్షీణత

**-క్యూ4లో 6 శాతం తగ్గిన ప్రాఫిట్**
**-రూ.140 డివిడెండ్ ప్రకటించిన సంస్థ**

**న్యూఢిల్లీ,**

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.3,659 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.3,911 కోట్ల లాభంతో పోలిస్తే 6.45 శాతం తగ్గింది. గత త్రైమాసికంలో రికార్డు స్థాయిలో వాహన విక్రయాలు జరిపినప్పటికీ మార్కెట్ టూ మార్కెట్ ప్రభావంతో లాభాల్లో కోత పడిందని పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 28.2 శాతం ఎగబాకి రూ.40,920 కోట్ల నుంచి రూ.52,462.5 కోట్లకు ఎగబాకినట్టు వెల్లడించింది.

మరోవైపు, గత త్రైమాసికంలో సంస్థ మరో చరిత్రను సృష్టించింది. కంపెనీ చరిత్రలో తొలిసారిగా ఒక త్రైమాసికంలో రూ.50 వేల కోట్ల విలువైన విక్రయాలు జరుపడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా సమావేశమైన కంపెనీ బోర్డు గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను ప్రతిషేరుకూ రూ.140 డివిడెండ్‌ను ప్రకటించింది. కిందటేడాది




ప్రకటించిన రూ.135 కంటే ఇది అధికం.

గత త్రైమాసికంలో సంస్థ నిర్వహణ ఖర్చులు రూ.37,585.5 కోట్ల నుంచి రూ.48,125.3 కోట్లకు పెరిగాయి.

నాలుగో త్రైమాసికంలో సంస్థ 6,76,209 యూనిట్ల వాహన విక్రయాలు జరిపింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే 11.8 శాతం పెరిగాయి.

2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,83,316 కోట్ల ఆదాయంపై రూ.14,679.5 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది.

గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ 24,22,713 యూనిట్ల వాహనాలను విక్రయించింది. వీటిలో దేశీయంగా 19,74,939 యూనిట్లను విక్రయించగా..4,47,774 యూనిట్ల వాహనాలను ఇతర దేశాలకు ఎగుమతి చేసింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ.14 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నట్టు ప్రకటించింది.

# స్పోర్ట్స్

## పంజాబ్ జైత్రయాత్రకు బ్రేక్..!


### దూబే, ఫెరీరా విధ్వంసం..


ఐపీఎల్-19లో పంజాబ్ కింగ్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఎదురైన ప్రత్యర్థినల్లా ఓడిస్తున్న పంజాబ్‌కు సొంత మైదానంలో రాజస్థాన్ రాయల్స్ ఊహించని పంచ్ ఇచ్చింది. ముల్లన్‌పూర్‌లో నిర్దేశించిన 223 పరుగుల ఛేదనను రాజస్థాన్ రాయల్స్ ధాటిగా మొదలెట్టింది. తొలి ఓవర్లోనే అర్ష్‌దీప్ సింగ్‌కు చుక్కలు చూపిస్తూ వైభవ్ సూర్యవంశీ(43) 6, 4, 4 బాదాడు. అనంతరం యాన్సెన్, ఫెర్గూసన్ ఓవర్లోనూ వైభవ్ విధ్వంసంతో 20 బంతుల్లోనే 51 పరుగులు చేసింది రాజస్థాన్.

అర్ధ శతకానికి చేరువైన వైభవ్ ఆ తర్వాతి బంతికే అయ్యర్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ధ్రువ్ జురెల్()ను చాహల్ ఔట్ చేసి రెండో వికెట్ అందించాడు. కాసేపు షాట్లతో అలరించిన యశస్వీ జైస్వాల్()ను సైతం వెనక్కి పంపిన చాహల్.. కెప్టెన్ రియాన్ పరాగ్()ను పెవిలియన్ చేర్చాడు. చాహల్ వేసిన 14వ ఓవర్లో తొలి రెండు బంతుల్ని 6, 4 గా మలిచిన పరాగ్ చివరి బంతికి బౌటయ్యాడు.

**దూబే, ఫెరీరా ధనాధన్**

వెంట వెంటనే వికెట్లు పడినా ఇంప్యాక్ట్ సబ్‌గా వచ్చిన



శుభమ్ దూబే(31 నాటౌట్) డొనొవాన్ ఫెరారా(52 నాటౌట్)లు అదరలేదు. గెలుపు బాధ్యత తీసుకున్న ఈ జోడీ పంజాబ్ నుంచి మ్యాచ్‌ను లాగేసుకుంది. అర్ష్‌దీప్ వేసిన 18వ ఓవర్లో ఫెరీరా 6, 4.. చివరి బంతిని దూబే స్టాండ్స్‌లోకి పంపగా మ్యాచ్ రాజస్థాన్ వైపు మళ్లింది. 12 బంతుల్లో 18 రన్స్ అవసరమైన వేళ.. ఫెర్గూసన్ బౌలింగ్‌లో 4, 6 బాదిన ఫెరీరా పంజాబ్ ఓటమిని ఖాయం చేశాడు. యాన్సెన్ వేసిన ఇన్నింగ్స్ చివరి ఓవర్లో స్ట్రెయిట్ సిక్సర్‌తో అర్ధ శతకం సాధించిన ఫెరీరా.. రాజస్థాన్‌కు 6 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.

**ప్రభ్‌సిమ్రన్, స్టొయినిస్ మెరుపులు**

పంజాబ్ కింగ్స్ ముల్లన్‌పూర్ భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(59) ఎప్పటిలానే శు భారంభమివ్వగా.. కూపర్ కొన్నొల్లీ(30), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(30)లు దంచేశారు. డెత్ ఓవర్లలో మార్కస్ స్టోయినిస్(62 నాటౌట్) సిక్సర్ల మోతతో పంజాబ్ స్కోర్ 200 దాటింది. బ్రిజేశ్ శర్మ వేసిన చివరి ఓవర్లో 4, 6 , 6 తో అర్ధ శతకం సాధించిన స్టోయినిస్ చివరి రెండు బంతుల్నీ బౌండరీ దాటించాడు. దాంతో, పంజాబ్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది.

## చైనా చేతిలో చిత్తుగా ఓడి..
## ఊబర్ కప్‌లో ముగిసిన భారత్ కథ


**హార్సెన్స్ (డెన్మార్క్)**

ఊబర్ కప్‌లో భారత కథ ముగిసింది. గ్రూప్-ఏలో ఆడిన మూడు మ్యాచ్‌లకు గాను రెండింట్లో ఓడిన భారత్.. ఈ టోర్నీ నుంచి గ్రూప్ దశ లోనే వైదొలిగింది. గ్రూప్ స్టేజ్‌లో చైనాతో జరిగిన ఆఖరి పోరులో భారత మహిళా షట్లర్లు 0-5తో దారుణంగా ఓడారు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు మినహా మిగిలిన షట్లర్లలో ఎవరూ చైనా క్రీడాకారిణుల జోరు ముందు తేలిపోయారు. ఈ టోర్నీలో 16 సార్లు విజేత అయిన చైనా చేతిలో ఓడిపోవడం భారత్‌కు ఇది వరుసగా మూడోసారి.సింగిల్స్ విభాగాల్లో పీవీ సింధు.. 16-21, 21-19, 19-21తో ప్రపంచ రెండో నంబర్ షట్లర్ వాంగ్ జియి చేతిలో పోరాడి ఓడింది. దేవికా.. 21-19, 17-21, 10-27తో జు వెన్ జింగ్ జోరుకు చిత్తవగా ప్రపంచ నాలుగో ర్యాంకర్ చెన్ యుఫీ 22-20, 21-13తో ఇషారాణిని మట్టికరిపించింది. డబుల్స్‌లో ప్రియా-శృతి ద్వయం.. 11-21, 8-21తో వరల్డ్ నంబర్ వన్ జోడీ లియు



షెంగ్ షు, టాన్ నింగ్‌కు కనీస పోటీనివ్వలేకపోయారు. రెండో డబుల్స్‌లో తనీషా-కవిప్రియ జోడీ.. 10-21, 21-12, 19-21తో లువో జు మిన్-జాంగ్ షు జియాన్‌ను చేతిలో ఖంగుతింది. గ్రూప్-ఏలో చైనా, ఆతిత్య డెన్మార్క్ టాప్-2లో నిలిచి క్వార్టర్స్‌కు దూసుకెళ్లగా భారత్, ఉక్రెయిన్ నిష్క్రమించాయి.

## క్వార్టర్స్‌కు సబలెంకా, సిన్నర్



మ్యాడ్రిడ్

ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జరుగుతున్న మ్యాడ్రిడ్ ఓపెన్‌లో టాప్ టెన్నిస్ ప్లేయర్లు అరీనా సబలెంకా, యానిక్ సిన్నర్ క్వార్టర్స్ చేరారు. మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ నంబర్ వన్ సబలెంకా.. 6-7 (1/7), 6-3, 6-2తో నవొమి ఒసాకా (జపాన్)ను ఓడించింది. కానీ మూడో సీడ్ కోకో గాఫ్ (అమెరికా).. 4-6, 6-1, 5-7 (5/7)తో నొస్కొవ (చెక్ రిపబ్లిక్) చేతిలో ఓడింది. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా ఓపెన్ గెలిచిన ఎలీనా రిబాకినా (కజకిస్థాన్) సైతం.. 6-7 (8/10), 4-6తో పొటపొవ (ఆస్ట్రియా) జోరుకు తలవంచింది. పురుషుల సింగిల్స్‌లో టాప్ సీడ్ సిన్నర్ (ఇటలీ).. 6-2, 7-5తో కామెరూన్ నూరీ (బ్రిటన్)పై అవలీల విజయం సాధించి క్వార్టర్స్ చేరగా రెండో సీడ్ జ్వెరెవ్ (జర్మనీ).. 6-3, 7-6 (7/2)తో టెరెన్స్ అట్మనె (ఫ్రాన్స్) పై గెలిచి ప్రిక్వార్టర్స్‌కు ప్రవేశించాడు.




# బాహుబలి 2' కి 9 ఏళ్లు..

## ఇండియన్ సినిమా రూపురేఖలు మార్చిన రాజమౌళి విజువల్ వండర్!

భారతీయ సినిమా చరిత్రను సమూలంగా మార్చేసి, తెలుగు సినిమా సత్తాను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన ఐకానిక్ మూవీ 'బాహుబలి 2: ది కన్‌క్లూజన్' నేటితో 9 ఏళ్ల పూర్తి చేసుకుంది. సరిగ్గా తొమ్మిదేళ్ల క్రితం 2017 ఏప్రిల్ 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించడమే కాకుండా సరికొత్త రికార్డులను లిఖించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా చిత్రబృందం 9 ఏండ్లు పూర్తిచేసుకున్నట్లు పోస్టర్‌ను వదిలింది. ప్రభాస్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడిగా నటించాడు. తమన్నా, అనుష్క హీరోయిన్లుగా నటించగా.. రాజమౌళి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం అప్పట్లోనే దాదాపు రూ.1,800 కోట్లకు పైగా ప్రపంచవ్యాప్త వసూళ్లు సాధించి రూ.1,000 కోట్ల మార్కును అందుకున్న తొలి భారతీయ సినిమాగా చరిత్ర సృష్టించింది. ముఖ్యంగా హిందీ చిత్రసీమలో సైతం అగ్ర హీరోల రికార్డులను తుడిచిపెట్టేసి, కేవలం హిందీ వెర్షన్‌లోనే రూ.500 కోట్లకు పైగా నెట్ వసూళ్లు సాధించి అందరినీ విస్మయానికి గురిచేసింది. నేడు భారతీయ సినిమాలో మనం చూస్తున్న 'పాన్-ఇండియా' ట్రెండ్‌కు బీజం వేసిన ఘనత నిస్సందేహంగా ఈ చిత్రానికే దక్కుతుంది.



# దర్శకురాలిగా మారతానంటున్న ఫరియా అబ్దుల్లా ..


## 'గాయపడ్డ సింహం' ప్రమోషన్స్‌లో ఆసక్తికర వ్యాఖ్యలు

జాతిరత్నాలు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఫరియా అబ్దుల్లా , చిట్టి పాత్రతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. తన సహజ నటన, భావ వ్యక్తీకరణతో యువతలో ప్రత్యేక స్థానం సంపాదించిన ఆమె, ఇప్పుడు 'గాయపడ్డ సింహం' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా విడుదలకు ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫరియా పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్ హీరోగా నటించగా, ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి కథానాయికలుగా కనిపించనున్నారు. తాను ఇందులో శాలిని అనే వ్లాగర్ పాత్రలో కనిపిస్తానని, చిన్న పాత్ర అయినప్పటికీ కథలో ప్రాధాన్యం ఉంటుందని ఫరియా తెలిపింది. తరుణ్ భాస్కర్‌తో ఒక ప్రేమ కథాంశం కూడా ఉంటుందని, దర్శకుడు కశ్యప్ కథను చాలా భిన్నంగా రూపొందించారని చెప్పింది. ఆయన సృష్టించిన పాత్రలు, కథా ప్రపంచం చాలా వినోదాత్మకంగా ఉంటాయని వెల్లడించింది.ఈ సినిమా పలు స్థాయిల్లో సాగే కథగా ఉంటుందని, ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందని ఫరియా వివరించింది. తన పాత్రలో హాస్య అంశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రేక్షకులు సినిమా చూసిన తర్వాత మళ్లీ చూడాలనిపించేలా ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేసింది. కథ నచ్చితే పాత్ర నిడివి గురించి పట్టించుకోకుండా నటిస్తానని ఫరియా పేర్కొంది. ఈ కథ వినగానే కొత్తగా అనిపించిందని, ప్రేక్షకులు ఖచ్చితంగా ఆనందిస్తారని ఆమె నమ్మకం వ్యక్తం చేసింది. తరుణ్ భాస్కర్‌తో పనిచేసిన అనుభవాన్ని గురించి మాట్లాడుతూ, ఆయన చాలా సరదాగా ఉంటారని, ఆయన హాస్య టైమింగ్ ప్రత్యేకమని చెప్పింది. చిన్న అభినయంతోనే నవ్వు తెప్పించగల సామర్థ్యం ఉందని పేర్కొంది. సినిమా తుది రూపం చాలా బాగా వచ్చిందని, ఇది విజయవంతమవుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో శ్రీ విష్ణు పాత్ర కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుందని, దానిని ఎంతో చక్కగా రూపొందించారని తెలిపింది. మానస చౌదరి హీరోను వదిలే పాత్రలో కనిపిస్తే, తాను అతనికి అండగా నిలిచే పాత్రలో నటించానని సరదాగా చెప్పింది. ఇక తన భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, ప్రస్తుతం కొన్ని కథలు రాస్తున్నానని, వచ్చే ఏడాది తన దర్శకత్వంలో సినిమా చేయాలని భావిస్తున్నానని ఫరియా వెల్లడించింది. ప్రస్తుతం 'భగవంతుడు', 'సిగ్మా' వంటి చిత్రాలతో పాటు సత్యదేవ్ కంచరణతో ఒక సినిమా కూడా చేస్తున్నానని తెలిపింది. 'గాయపడ్డ సింహం'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైన ఫరియా అబ్దుల్లా, భవిష్యత్తులో దర్శకురాలిగా మారాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

### మళ్లీ రాబోతున్న

# '3 ఇడియట్స్'..

## ఆమీర్ ఖాన్ క్రేజీ అప్‌డేట్!




ఇండియన్ సినిమాను ఒక ఊపు ఊపేసిన '3 ఇడియట్స్' చిత్రానికి సీక్వెల్ రాబోతుందని తెలిపాడు మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్. ప్రముఖ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీ ప్రస్తుతం '3 ఇడియట్స్ 2' స్క్రిప్ట్‌పై కసరత్తు చేస్తున్నారని, ఈ కథ మొదటి భాగం ముగిసిన పదేళ్ల తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో ఉండబోతోందని ఆయన వెల్లడించారు. ఇటీవల బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమీర్ మాట్లాడుతూ.. హిరానీ వినిపించిన ఈ కథ అద్భుతంగా ఉందని, మొదటి భాగంలో ఉన్న హాస్యం మరియు భావోద్వేగాలు ఇందులోనూ పుష్కలంగా ఉన్నాయని పేర్కొన్నారు. అభిజిత్ జోషి, రాజ్‌కుమార్ హిరానీ కలిసి ఒక అసాధారణమైన కథను సిద్ధం చేశారని, ఈ ప్రాజెక్ట్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని ఆమీర్ తెలిపారు. మరోసారి ఫున్సుక్ వాంగ్డు (రంచో) పాత్రలో కనిపించే అవకాశం రాబోతుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఇక '3 ఇడియట్స్' చిత్రం విషయానికి వస్తే.. 2009లో విడుదలైన ఈచిత్రం భారతీయ విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ, స్నేహం, ఇష్టమైన రంగంలో రాణించాలనే సందేశాన్ని ఇస్తూ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆమీర్ ఖాన్‌తో పాటు ఆర్. మాధవన్, శర్మన్ జోషి, కరీనా కపూర్ నటించిన ఈ చిత్రం అప్పట్లో రూ.200 కోట్ల మార్కును దాటిన తొలి ఇండియన్ మూవీగా రికార్డు సృష్టించింది. చాలా కాలంగా ఈ సినిమా సీక్వెల్ గురించి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఆమీర్ స్వయంగా క్లారిటీ ఇవ్వడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవు. అయితే రాజ్‌కుమార్ హిరానీతో ఆమీర్ చేయాలనుకున్న 'దాదాసాహెబ్ ఫాల్కే' బయోపిక్ మాత్రం స్క్రిప్ట్ పరమైన కారణాల వల్ల ప్రస్తుతానికి నిలిచిపోయినట్లు సమాచారం. మరోవైపు ఆమీర్ ఖాన్ కెరీర్ విషయానికి వస్తే, ఆయన భారత్‌పే కో-ఫౌండర్ అశ్నీర్ గ్రోవర్ బయోపిక్‌లో నటించే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. రాహుల్ మోడీ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రంలో శ్రద్ధా కపూర్ హీరోయిన్‌గా నటించే ఛాన్స్ ఉంది, దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ప్రస్తుతం ఆమీర్ ఖాన్ తన కుమారుడు జునైద్ ఖాన్ నటించిన 'ఏక్ దిన్' సినిమా ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం మే 1న విడుదల కానుంది. ఈ ప్రమోషన్ల వేదికగానే ఆమీర్ '3 ఇడియట్స్ 2' గురించి అప్‌డేట్ ఇచ్చి నెట్టింట భారీ హైప్‌ను క్రియేట్ చేశారు.



### లాయర్ పాత్రలో

# కాజల్

కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది ఇండియా స్టోరీ'. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాగర్ బి షిండే నిర్మిస్తున్నారు. జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. పంటసాగులో పురుగు మందుల వినియోగం, పెస్టిసైడ్స్ కంపెనీల కుంభకోణాల నేపథ్యంలో రైతు సమస్యల్ని, సమకాలీన అంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వ్యవస్థలోని అవినీతిపై పోరాడే న్యాయవాదిగా కాజల్ అగర్వాల్ కనిపించనుంది.రసాయనాల దుర్వినియోగం కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సంక్షోభానికి దారితీస్తుందని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించబోతున్నామని నిర్మాత సాగర్ బి షిండే తెలిపారు. నిజాయితీగా చేసిన ప్రయత్నమిదని, సందేశంతో పాటు వినోదాత్మక అంశాలుంటాయని దర్శకుడు చేతన్ డీకే చెప్పారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా శ్రేయస్ తల్పడే నటిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నది.

# కన్నీళ్లను ఆపుకోలేకపోయా!

దక్షిణాదిలో తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న సాయిపల్లవి 'ఏక్ దిన్' చిత్రంతో హిందీ చిత్రసీమలోకి అరంగేట్రం చేస్తున్నది. అమీర్‌ఖాన్ కుమారుడు జునైద్‌ఖాన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకుడు. అమీర్‌ఖాన్ నిర్మాణ భాగస్వామి. మే 1న సినిమా విడుదల కానున్నది. ఈ సినిమా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సాయిపల్లవి భావోద్వేగభరితంగా మాట్లాడింది. తాను ఇప్పటివరకు ఏం సాధించానో తెలియదని, అయితే వివిధ భాషల్లో గొప్ప ప్రతిభావంతులతో కలిసి పనిచేశాననే సంతృప్తి మాత్రం మిగిలిందని చెప్పింది.హిందీ ప్రేక్షకులు తనను ఎలా స్వీకరిస్తారోనని కాస్త ఆందోళనగా ఉందని సాయిపల్లవి తెలిపింది. 'ఈ సినిమా చూసి కన్నీళ్లను ఆపుకోలేకపోయా. చుట్టూ లైట్స్ లేకుండా ఉంటే ఏడుపు ఆగేది కాదు. అమీర్‌ఖాన్‌లా అందరి ముందు ఎమోషనల్ అవ్వాలంటే చాలా ధైర్యం కావాలి. నేను మాత్రం భావోద్వేగాలను చాలా వరకు కంట్రోల్ చేసుకున్నా. 'ఏక్ దిన్' హృద్యమైన ప్రేమకథ. బాలీవుడ్‌లో నాకు శుభారంభాన్నిస్తుందనే నమ్మకం ఉంది' అని చెప్పింది. ఈ సినిమా 'ఒక రోజు' టైటిల్‌తో తెలుగులో విడుదలకానుంది.



Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com